క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న భక్తవత్సల్‌రెడ్డి

వాకాడు: మండలంలోని బాలిరెడ్డిపాళెం పట్టాభి రామాలయంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆలయ ధర్మకర్త కే భక్తవత్సల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 13 ఏళ్లుగా దాతల సహకారంతో ఆలయంలోని మూలమూర్తులు, ఉత్సవమూర్తుల చిత్రపటాలతో క్యాలెండర్‌ను రూపొందించి, అందజేస్తున్నట్లు తెలిపారు. భక్తులు, సమీప గ్రామాల్లోని వారికి క్యాలెండర్‌ను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దీవి అనంతాచార్యులు, మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శ్రీరామసేన అధ్యక్ష, కార్యదర్శులు హరీష్‌రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



హోమ పూజలు చేస్తున్న ఉభయకర్తలు

చిల్లకూరు: మండలంలోని తూర్పుకనుపూరులో ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం చండీ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద మంత్రోచ్చారణల నడుమ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు చైర్‌పర్సన్ ఇంద్రసేనమ్మ మాట్లాడుతూ లోకకల్యాణార్థం ప్రతి పౌర్ణమికి చండీ హోమం నిర్వహిస్తున్నామని, దీన్ని కొనసాగించేందుకు భక్తులు సహకారం అందించాలని కోరారు. ఆలయ ఈఓ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

అసమానతలు రూపుమాపాలి



ప్రతిజ్ఞ చేస్తున్న జై భారత్ సభ్యులు

గూడూరురూరల్: దేశంలో అసమానతలు రూపుమాపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని జై భారత్ రాష్ట్ర కార్యదర్శి టీ నాగరాజు అన్నారు. పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం అసమానతలను రూపు మాపేలా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో దేశంలోని పాలకులు, హిందూ ధర్మమని, అసమానతలు పాటించి దళితులను తక్కువగా చేసే వారని, ఆ వ్యవస్థ నేటికీ కొనసాగుతుందన్నారు. అనంతరం అసమానత వ్యతిరేక సాహిత్యం పుస్తకాన్ని విడుదల చేశారు. పీ వెంకటేశ్వర్లు, ఆచారి, శీనయ్య, బాసా, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

వెంకటగిరిరూరల్: మున్సిపాలిటీలోని 14వ వార్డులో బుధవారం ఉదయం 6.30 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కార్యాలయ వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపాయి. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చాయి.

పేదలకు దుప్పట్లు పంపిణీ

కోట: మండల కేంద్రంలోని షిరిడీ సాయి అక్షయ సేవాసమితి సహకారంతో బాలిరెడ్డిపాళెంలో మంగళవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సేవా సమితి సభ్యుడు ఆర్ చంద్రాచారి జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఏ రమణ య్య, ఏ సుబ్బయ్య, పీ కోటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కండలేరులో 13.055 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటి కి 13.055 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగ కాలువకు 40 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిస్‌కు10 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ముక్కంటి ఆలయానికి వెండి గిన్నె బహూకరణ



వెండిగిన్నెను బహూకరిస్తున్న దాత

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి మంగళవారం నాయుడుపేటకు చెందిన రాఘవేంద్ర గ్రూప్స్ అధినేత కె.సురేష్, సోదరి లత కలిసి రూ.50 వేలు విలువజేసే వెండి గిన్నెను కానుకగా బహూకరించారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులును కలిసి దాన్ని అందజేశారు. దాతలకు స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే నిత్యాన్నదాన పథకానికి మంగళవారం శ్రీకాళహస్తికి చెందిన ఎస్.శివప్రసాద్ దంపతులు రూ.25,101 విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

దేశానికే తలమానికంగా నిలవాలి

- ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించిన నేదురుమల్లి



వెంకటగిరి రూరల్: క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు దేశానికే తలమానికంగా నిలవాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. పట్టణంలోని విశ్వోదయ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలపై మక్కువ పెంపొందించే దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించినట్లు తెలిపారు. ఇవి గిట్టని కొందరు ప్రతిపక్ష నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది సమంజసం కాదన్నారు. యువత క్రీడలు ఆడడంతో వారిలో మానసికోల్లాసం పెరగడంతోపాటు శారీరక దృఢత్వం చేకూరుతుందన్నారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు 50 రోజుల పాటు నిర్వహించడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. అంతకుముందు మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, నెల్లూరు జిల్లా గ్రంథాలయసంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, విప్ లక్ష్మి, వైస్ చైర్మన్ ఉమామహేశ్వరి, బాలయ్య, కౌన్సిలర్లు క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించారు.

పారవోలులో...

వెంకటగిరి రూరల్ మండలంలోని పారవోలులో ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పద్మావతి, ఏడీఏ నాగార్జునసాగర్ మంగళవారం ఆడుదాం.. ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడా కారులకు కిట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పీ శ్రీదేవి, సర్పంచ్ ఎస్ అమ్ములు, వైఎస్సార్‌సీపీ నేత సదారెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతి ఒక్కరు రాణించాలి

సైదాపురం: ప్రతి ఒక్కరూ క్రీడల్లో కూడా రాణించాలని మండల ప్రత్యేకాధికారి శ్రావణ్‌కుమార్ కోరారు. సైదాపురం ఉన్నత పాఠశాలలో సర్పంచ్ శారద అధ్యక్షతన ఆడుదాం ఆంధ్ర పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు, క్రీడాస్ఫూర్తిని ప్రోత్సాహించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు ఎస్ రామ్‌గోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు జీ శివకుమార్, నేతలు ప్రసాద్‌రెడ్డి, వెంకట్రాజు, శివకుమార్, పీడీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



వెంకటగిరి రూరల్: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తదితరులు

అట్టహాసంగా ఆడుదాం

దక్కిలి: ఆడుదాం..ఆంధ్ర క్రీడా పోటీలు దక్కిలి మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. దక్కిలి ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆటలు పోటీలను ఎంపీపీ రాజశేఖర్, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఎంఈఓలు వెంకటేశ్వర్లు, జగదీష్, వెలికల్లు సర్పంచ్ వెంకటరమణ, దేవులపల్లి మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర

రాపూరు: మండలంలోని సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు ఉత్సాహంగా ప్రారంభించారు. కండలేరు జెడ్పీ హైస్కూలు ప్రాంగణంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ దయాకర్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాపూరు జెడ్పీ హైస్కూలులో జేసీఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, వ్యవసాయ సలహామండలి కన్వీనర్ ఎస్ రవీంద్రారెడ్డి క్రీడాపోటలను ప్రారంభించారు. అలాగే సిద్ధవరం, గోనపల్లె గ్రామాల్లోనూ ఆటలపోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో కే మధుసూదన్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, లీలామోహన్ రెడ్డి, ఖాదర్‌బాషా, రమణారెడ్డి పాల్గొన్నారు.



సైదాపురం: పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు



దక్కిలి: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ



రాపూరు: కండలేరులో పోటీలు ప్రారంభిస్తున్న దయాకర్‌రెడ్డి

'ఆడుదాం ఆంధ్ర'తో క్రీడాస్ఫూర్తి



గూడూరురూరల్: బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్: ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు గ్రామాల్లోని యువతీ యువకుల్లో క్రీడాస్ఫూర్తిని నింపుతాయని, ఇందులో భాగంగా ఐదు రకాల ఈవెంట్లను నిర్వహించేలా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గుర్తింపు లేకుండా ఎంతో మంది క్రీడాకారులున్నారని, వారిని వెలుగులోకి తీసుకుని వచ్చేందుకు ఎవరి సాయం లేకుండా నేరుగా క్రీడాకారులే సచివాలయంలో తమ పేర్లు నమోదు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. సచివాలయాల పరిధి ఎంపికైన క్రీడాకారులకు బహుమతులు ఇచ్చేందుకు రూ.12 కోట్లకు పైగా విలువ వెచ్చిస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం క్రికెట్, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఆ తరువాత గత ఏడాది రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో మూడో స్థానం సాధించిన స్థానిక క్రీడాకారిణి శ్రవంతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డీఎల్‌డీఓ వాణి, జెడ్పీటీసీ సభ్యులు యూ యామిని, ఎం శీనయ్య, సీనియర్ నాయకులు బీ విజయకుమార్, కే కల్పలత, పార్టీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, బీసీ సంఘ నాయకులు జగదీష్, కే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా కారులకు గుర్తింపు నిచ్చేందుకే..

చిల్లకూరు: గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను వెలుగులోకి తీసుకుని వచ్చి, వారికి గుర్తింపు నిచ్చేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. మండలంలోని ఓడూరులో క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారదమ్మ, ఎంపీడీఓ వెంకటసూర్యసాయి, ఎస్ఐ అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



చిల్లకూరు: క్రికెట్ కిట్లు అందిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే..

చిట్టమూరు: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వైస్ ఎంపీపీ రమణయ్య తెలిపారు. స్థానిక జెడ్పీ హైస్కూలులో వైస్ ఎంపీపీ రమణయ్య క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షాలెట్, ఈఓపీఆర్డీ మనోహర్‌గౌడ్, పీఈటీ భరత్ మహీపతి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం

కోట: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మంగళవారం ఎంపీపీ అంజమ్మ కోట బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. మండలంలో పోటీల నిర్వహణకు ఆరు క్రీడామైదానాలను అధికారులు సిద్ధం చేశారు. కోట బాలుర ఉన్నత పాఠశాల, ఎస్సీ, బీసీ గురుకుల పాఠశాలలు, గోవిందపల్లె జెడ్పీ హైస్కూలు, చిట్టేడు హైస్కూల్, ఎస్టీ గురుకుల పాఠశాలలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఎంపీడీఓ భవానీ, జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



చిట్టమూరు: క్రీడలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ రమణయ్య



కోట: గోవిందపల్లెలో కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు

విజయసాయి రెడ్డికి ఆత్మీయ స్వాగతం



విజయసాయిరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి, కామిరెడ్డి తదితరు నాయకులు

నాయుడుపేటటౌన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత, పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ వేణుంబాక విజయసాయి రెడ్డికి మంగళవారం గూడూరు సమీపంలోని జాతీయ రహదారి వద్ద సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య , ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. గజమాలలు వేసి, శాలువలు కప్పి ఆత్మీయంగా సత్కరించారు. ఎమ్మెల్యేవెంట నియోజవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఉన్నారు. అక్కడి నుంచి విజయసాయి రెడ్డి నెల్లూరుకు బయలుదేరి వేళ్లారు. స్వాగతం పలికిన వారిలో మండల కన్వీనర్ టీ.సుబ్రహ్మణ్యం రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కే.దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి, నాయకులు దువ్వూరు గోపాల్‌రెడ్డి, కే.రాజారెడ్డి, బీ.మల్లికార్జునరెడ్డి, కే.జయరామయ్య, సీహెచ్.కుమార్, మహిళా రాష్ట్ర కార్యదర్శి రత్నశ్రీ, వెంకటకృష్ణారెడ్డి, డీ.రవి, నాగార్జున ఉన్నారు.

మంత్రి కాకాణితో ఎమ్మెల్యే కిలివేటి భేటీ

సూళ్లూరుపేట: వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు ఇటీవల సంభవించిన వరదల విషయమై చర్చించారు. నియోజకవర్గంలో వ్యవసాయరంగం అభివృద్ధికి సహకారం అందించాలని మంత్రి కాకాణిని ఎమ్మెల్యే కిలివేటి కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు పీ ప్రభాకర్‌రెడ్డి, ఎం మునీష్‌రెడ్డి, కే సురేష్‌బాబు ఉన్నారు.

పక్కా ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి

చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మంజూరు చేసి పక్కాఇళ్లను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో జగనన్న లే అవుట్‌లు ఉన్నాయని, వాటిలో కొంత మంది లబ్ధిదారులు పనులు మొదలు పెట్టలేదన్నారు. అలాగే వ్యక్తిగతంగా స్థలం ఉన్న వారు కూడా ఇల్లు కట్టుకునేందుకు ముందుకు వస్తున్నారని, వారికి కూడా ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు. అనంతరం హౌసింగ్ డీఈ చలమయ్య మాట్లాడుతూ పక్కా ఇళ్ల నిర్మాణాలను ప్రతి రోజు పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎంపీడీఓ వెంకటసూర్యసాయి, హౌసింగ్ ఏఈ అహ్మద్‌బాషా, జెడ్పీటీసీ సభ్యుడు శీనయ్య, ఎస్ శారదమ్మ, కే అశోక్, ఎం శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

ఘనంగా గురు దత్తాత్రేయ జయంతి



దత్తాత్రేయస్వామికి పాలాభిషేకం చేస్తున్న ఉభయకర్తలు



దత్తాత్రేయ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

సూళ్లూరుపేట: పట్టణంలోని సాయి సన్నిధి సత్సంగ మందిరం, సాయినగర్ లోని సాయిబాబా మందిరంలో గురు దత్తాత్రేయ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అభిషేకం, 108 స్వర్ణ కమలాలతో అష్టోత్తర శతనామ పూజ, గురుచరిత్ర పారాయణం, దత్తాత్రేయ హోమం, ధునిపూజ చేశారు. అనంతరం 108 లీటర్ల పాలతో దత్తాత్రేయస్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ కవిత, పీ ప్రభాకర్‌రెడ్డి ఉభయకర్తలుగా వ్యవహరించారు. సాయిబాబా మందిరంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ చంద్రశేఖర్ సౌజన్యంతో అన్నదానం చేశారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: పట్టణంలోని కుమ్మరిగుంట సాయిబాబా మందిరంలో మంగళవారం షిరిడీ సాయి ఆశ్రమ ఎడ్యుకేషనల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో దత్త జయంతి సందర్భంగా పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం దత్తాత్రేయస్వామి హోమం, నవగ్రహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిపారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు.

నేడు జగనన్నకు చెబుదాం

తడ: మండల కేంద్రంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆమోసుబాబు తెలిపారు. ఉదయం 9.30 నుంచి స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని, తమ సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరేలా విన్నవించుకోవచ్చన్నారు.

సూళ్లూరుపేటకు మంచి పేరు తేవాలి



నాయుడుపేట టౌన్: క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరుస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేటటౌన్: గ్రామీణ యువత రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణించి, సూళ్లూరుపేటకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆకాంక్షించారు. పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్ కే దీపిక తదితర నాయకులు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పోటీల్లో రాణించి, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి, మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ఈ పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహ పడకూడదన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13 సచివాలయాల పరిధిలో మొదటి రోజు క్రికెట్ పోటీలు పోటాపోటీగా జరిగాయి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఎంపీపీ ధనలక్ష్మి, రత్నశ్రీ , వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, కే రాజారెడ్డి, బీ మల్లికార్జునరెడ్డి, కే జయరామయ్య, డీ రవి, సీహెచ్ కుమార్, చంద్రారెడ్డి, మెస్ భాస్కర్‌రెడ్డి, ఆర్ శేఖర్, పీ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సేవా గుణాన్ని చాటుకున్న ఎమ్మెల్యే

పట్టణంలో జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఎస్ఎస్ఆర్ కాలనీకి చెందిన గణేష్ అనే యువకుడికి గాయపడ్డాడు. ఆటను తిలకిస్తున్న ఎమ్మెల్యే అతనిని పరామర్శించి, వెంటనే తన కారులో వైద్యశాలకు పంపి, వైద్య సేవలను అందించేలా చర్యలు చేపట్టి, తన సేవాగుణాన్ని చాటుకున్నారు.

ఘనంగా ఆడుదాం ఆంధ్ర

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని ఎనిమిది సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కేసీఎన్ గుంట సచివాలయ పరిధిలోని సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కబడ్డీ, బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. కేసీఎన్ గుంట సర్పంచ్ జే దేవసేన, ఇన్‌చార్జి ఎంపీడీఓ మురళీకృష్ణ పాల్గొన్నారు.



నాయుడుపేటటౌన్: గాయపడిన క్రీడాకారుడిని తన కారులో ఆస్పత్రికి పంపుతున్న ఎమ్మెల్యే



సూళ్లూరుపేట రూరల్: వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

క్రీడాకారులకు చక్కటి అవకాశం

ఓజిలి: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర పోటీలు చక్కటి అవకాశం అని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండలంలోని వెంకటరెడ్డిపాళెం, ఓజిలి సచివాలయాల్లో ఆడుదాంఆంధ్ర పోటీలను మంగళవారం ఎంపీపీ జీ అరుణారెడ్డి, మండల కన్వీనర్ పీ హరనాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీడీఓ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మోహన్, ఎంఈఓ చంద్రశేఖర్, నేతలు పృద్వీకుమార్ యాదవ్, అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర

దొరవారిసత్రం: మండలంలోని నాలుగు సెంటర్లలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఏకొల్లు, కల్లూరు, ఉచ్చూరు, సూరపుఅగ్రహారం గ్రామాల్లో సిద్ధం చేసిన మైదానాల్లో తొలిరోజు జరిగిన క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీల్లో 36 జట్లు పాల్గొన్నట్లు స్థానిక ఎంపీడీఓ రఘురామయ్య తెలిపారు. వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు.

ప్రతిభ కనపరచాలి

పెళ్లకూరు: ఆడుదాం ఆంధ్ర పోటీల్లో గ్రామాల్లోని క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలని ఎంపీపీ శేఖర్‌రెడ్డి అన్నారు. పెళ్లకూరులో ఆడుదాం ఆంధ్ర పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రతో వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ తదితర క్రీడల్లో ప్రతిభ కనబరచాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్‌బాబు పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో ప్రతిభ వెలికితీతకే..

తడ: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో ప్రతిభ వెలికితీతకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహిస్తుందని ఎంపీపీ రఘురెడ్డి అన్నారు. మంగళవారం తడ ఉన్నత పాఠశాలలో నిర్వహించి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంఈఓ మల్లికార్జున రావు పాల్గొన్నారు.



తడ: క్రికెట్ ఆడుతున్న ఎంపీపీ రఘురెడ్డి



ఓజిలి: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ రజనీకాంత్



దొరవారిసత్రం: ఏకొల్లు మైదానంలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు



పెళ్లకూరు: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి